### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 120

# దేవుని చిత్తము చేయుటకు జీవితములోని ప్రమాణము

## (The Standard in life for doing Gods Will)

గలతీ 6:16 "ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారందరికి, అవగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక.

దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమన్నాడో వినండి: ఇప్పుడు దేవుడు ఏమి చేసియున్నాడో ముందుకు వెళ్ళి చూచుటకు బదులుగా, మనం వెనుకకు వెళ్ళి ఎవరో సోదరుడు మన వెనుక చెప్పినదానిని చూస్తాము. మనము వెనుకకు చూడరాదు, మనము ముందుకు చూడాలి, ముందుకు కొనసాగుతూ వుండాలి. విప్పబడిన నిధులను మనము కలిగియున్నాము పరి. మార్కు 11:23, 24లో యేసు అన్నాడు, "ఎవడైననూ, ఈ కొండను చూచి – నీవు ఎత్తబడి సముద్రములో పడవేయ బడుము, అని చెప్పి, తన మనసులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". ఏ షరతులు లేవు, అది కేవలము పరిమితిలేనిది", అందుచేత ప్రార్ధన చేయునపుడు మీరు అడుగుచున్నవాటి నెల్లను పొందియున్నామని నమ్ముడి; అపుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను", అది ఏమైనప్పటికీ దైవిక స్వస్థత, సంతోషము, సమాధానము, ఏదైననూ.

ఇప్పుడు, నీవంటావు, "బ్రెన్హామ్ సోదరుడా ఒకరి ప్రాణం తీసివేయబడాలని లేక ఏదో చెడు సంభవించాలని ఎవరికొరకైన ఒకవేళ మనము అడిగితే". సరే, అలాటి కార్యము కొరకు నీవు నిజముగా క్రైస్తవ విశ్వాసమును కలిగియుండలేవు. క్రైస్తవ కార్యములను అడుగుట కొరకు అది క్రైస్తవ ఆత్మను తీసుకుంటుంది– క్రీస్తునుండి కార్యములు పొందుటకు. (1)

ఇప్పుడు, నీవు, దీనిని కేవలము ఊహాతీతముగా చెప్పినట్లైతే, అది సంభవించదు. కానీ ఏదో నీలో వుండి, నీవు ఆ పనికొరకు అభిషేకించ బడినట్లైతే, మరియు దానిని చేయుట దేవునిచిత్తమై యున్నదని నీవు ఎరుగినపుడు, మరియు దానిని మాట్లాడినప్పుడు, అవి తప్పక సంభవించవలెను.

దానిని చెప్పినది ఆయనేయై యున్నాడు, "నా యందు మీరును, మీ యందు నా మాటలును నిలిచియున్న యెడల, మీకేది ఇష్టమో అడుగుడి అది మీకు అనుగ్రహించబడును". (యోహాను 15:7). ఓ, మైక్ ఓ, మై! నా భావమేమిటో మీరు చూశారా? (2)

ఎల్లప్పుడు గుర్తించుకోండి, సంఘమాబీ దేవుని యొక్క మాటలు సత్యమై యున్నవి. మీరు దానివైపు సరియైన విధానములో చూసినట్లైతే, ఏ దైవిక వాగ్దానము పట్లయినా సరియైన మానసిక దృక్పధముతో ఉన్నపుడు, నేను నమ్ముతాను, దేవుడు దానిని నెరవేరు స్తాడు. అయితే గుర్తుంచుకోండి, జీవితములో ఇక్కడ నాయొక్క ప్రమాణము ఉన్నది. దీనిని చేయుటకు నేను ప్రయత్నం చేసియున్నాను. మొదటి విషయము, అది దేవునియొక్క చిత్తమా కాదా అని నేను కనుగొనుటయే. తరువాత నేను అది దేవుని చిత్తమని నేను ఎరిగియున్నాను. తరువాత సంగతేమనగా, దీనిని చేయుటలో నీయొక్క ఉద్దేశ్యము మరియు యొక్క లక్ష్యముయై యున్నది. అప్పుడది దేవుని చిత్తమై యున్నటైతే, నా ఉద్దేశము మరియు నా లక్ష్యము సరియైనదైతే, అది జరుగుతుందని అప్పుడు నేను విశ్వాసమును కలిగియుంటాను. ఏలయనగా, మొదటిగా, అది దేవుని చిత్తమైయున్నది. మరియు నా ఉద్దేశము ఆయన్ని మహిమ పర్చుటయై యున్నది మరియు నా లక్ష్యము ఆయనను సంతోషర్చుట మరియు మహిమనంత ఆయనకు ఇచ్చుటయున్నది. చూడండి? అక్కడ స్వార్థపూరితమైన ఏ ఉద్దేశ్యము, దానిగూర్చి లేదు. నీవు స్వార్థపూరితమైన ఉద్దేశ్యమును కలిగియున్నట్లైతే అది పనిచేయదు. నీ ఉద్దేశ్యము నీ కొరకు డబ్బులు సంపాదించుకొనుట కొరకు అయితే, లేక మరిదేని కొరకైనా, ఎందుచేత, నీవెన్నడూ జయం పొందలేవు. ప్రభువు యొక్క చిత్తమునకు బయట దేనినైనా చేయుటకు ప్రయత్నించినపుడు అప్పుడది ఆరంభములోనే పనిచేయదు.

కాబట్టి అక్కడ నిజమైన విశ్వాసము ఉన్నది, అయితే నీవు తప్పక దేవుని కాలువ అయిన నిజమైన విశ్వాసంలోనికి రావాలి. అక్కడ మానవవిశ్వాసం ఉన్నది, తరువాత అక్కడ దేవుని యొక్క విశ్వాసం వున్నది (గలతీ 2:20) మరియు నీవు తప్పక దైవభక్తితో కూడిన నమ్మే విశ్వాసమును కలిగియుండాలి (2 కొరింధీ 4:13), ఇప్పుడు, అది దైవభక్తిగల విశ్వాసమైనపుడు, నీలో తప్పక క్రీస్తుయొక్క

మనస్సును కలిగియుండాలి (పిలిప్పీ 2:5, 8). అప్పుడు ఆవిధంగానే దేవుడు తన దర్శనములను, ప్రత్యక్షతలను నీకు చూపిస్తాడు, మరియు ఈ కార్యములన్నియూ క్రీస్తుయొక్క మనస్సు నీలో వుండుట ద్వారా వస్తాయి. మీకు అర్ధమయిందా? "క్రీస్తుయేసునకు కలిగిన ఈ మనసును మీరును కలిగియుండుడి" (1)

ఈ మధ్యనే నేను ఒక మనిషితో కారులో ప్రయాణం చేయుచున్నాను. అతడన్నాడు, "దానిని ఆలోచించండి. మనము ఈ భూమిమీద వున్నాము, మనము వుండి యున్నట్లుగా, యూదుల బైబిలు అని పిలువబడు కథ ద్వారా మనము రక్షించబడి యున్నాము, అంత మాత్రమే మనకు తెలుసు, అది అంతమాత్రమే మనం చెప్పగలము.

కానీ నేనన్నాను, "అయ్యా, నీవు దానిని ఎలా చెబుతున్నావో నీకు అర్ధం. కావటంలేదు కానీ అది ఒక యూదుల కట్టుకథ కాదు," అని నేనన్నాను. "సరే, నీవు ప్రార్ధన చేసేటపుడు ఎవరికి ప్రార్ధన చేస్తావు? నేను ఫలానా దానికొరకు అడుగుతాను మరియు కొన్ని కార్యములు అడుగుతాను; నేను వాటిని పొందలేదు". నేనున్నాను, "నీవు తప్పుగా ప్రార్ధన చేస్తున్నావు; దేవుని మనస్సు మారాలని తప్పక ఎన్నడూ మనం ప్రార్ధనచేయరాదు; మన మనస్సునే దేవుడు తప్పక మార్చాలని మనం తప్పక ప్రార్ధన చేయాలి, దేవుని మనసుకు ఏవిధమైన మార్పు అవసరం లేదు.

ఒకసారి ఒక యవ్వన బాలుడైన కేథలిక్ కుర్రవాడు నాకు తెలుసు అతడు ఒక ప్రార్ధనా పుస్తకాన్ని కలిగియున్నాడు, తన తల్లి బ్రతకాలని అతడు ప్రార్ధనలు వల్లిస్తున్నాడు. మరియు ఆమె చనిపోయినది, అప్పుడతడు ఆ ప్రార్ధనా పుస్తకాన్ని అగ్నిలో పడవేశాడు. సరే చూడండి, నేను ప్రార్ధనా పుస్తకం కొరకు వెళ్ళను; అయితే ఎలాగో చూడు, నీవు తప్పు ఆలోచనను తీసుకున్నావు. దేవుడు ఏమి చెయ్యాలా అని నీవు ఆయనకు చెప్పుటకు ప్రయత్నము చేయుచున్నావు. మన ప్రార్ధన తప్పక ఎలా వుండాలంటే, "ప్రభువా, నీ వాక్యమునకు సరిపోవు నట్లు నన్ను మార్చుము". "నేను నీ మనసును మారుస్తాను", కాదు. అయితేబీ నీవు నా మనస్సు మార్చుము. చూడు? నీ చిత్తమునకు నా మనస్సును మార్చుము, మరియు నీ యొక్క చిత్తము ఇక్కడ

గ్రంధములో వ్రాయబడియున్నది మరియు, ప్రభువా, నా మనస్సు సరిగ్గా నీ మనసువలె మారువరకు నన్ను వెళ్ళనియ్యవద్దు. మరియు నా మనసు నీ మనసు వలె సరిచేయ బడినప్పుడు, అప్పుడు నీవు వ్రాసిన ప్రతిమాటను నేను నమ్ముతాను, మరియు నీవు అక్కడ అన్నావు, "నిన్ను ప్రేమించే వారికి సమస్తము సమకూడి మేలుకొరకై జరుగుతాయి. ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. అది అంతయూ మేలు కొరకై సమకూడి జరుగుచున్నాయి". (రోమా 8:28-30).

అక్కడ ఒక మనిషి నాతో యిలా అన్నాడు, "నీవు ఒక క్రీస్తువిరోధివని నేను నమ్ముతాను". నేనన్నాను, "అది నా ప్రభువును సంతోషరిచినట్టైతే నేను అలాగుననే ఉండగోరు చున్నాను, ఆయన నన్ను ఎలా ఉండమని కోరతాడో నేను అలానే ఉంటాను. నేను ఆయన్ని ప్రేమిస్తాను. మరియు ఆయన నన్ను నరకములో పడవేసినట్టైతే, నేను యింకను ఆయన్ని ప్రేమిస్తాను, ఇప్పుడు నేను కలిగియున్న అదే ఆత్మతో నేను వెళ్ళినట్టైతే". అతడు నన్ను వింతగా చూశాడు.

నేను అక్కడయున్న వారిలో నాలుగు లేక అయిదు మందిని చూశాను; యవ్వన భార్యలు, చక్కని స్త్రీలు, ఆ భార్యలను ఆ బాలురు ఎంతప్రేమించియుంటారో. కాబట్టి నేను " వారితో అన్నాను, "దానిని పరీక్షించుటకు ఇక్కడ ఒక మార్గమున్నది. మీకు వివాహము కాకమునుపు, నీవు వెళ్ళి నీయొక్క బాలిక స్నేహితురాలితో దానిపై మాట్లాడి, ఇలా అన్నావు, "నీకు తెలుసా, మనకు వివాహమైనట్లు నాకు కలవచ్చింది, మరియు మనకు పిల్లలు పుట్టారు. మనము సంతోషముగా జీవిస్తున్నాము, మరియు ప్రభువు యొక్క రాకడ కొరకు ఎదురుచూస్తున్నాము, అవన్నియూ". అప్పుడు ఆ బాలిక నీతో అంటుంది, "నీకు తెలుసా, నేను మరొక పురుషుని నీకంటే ఎక్కువ ప్రేమంచియున్నాను అంటే, నీవు నీ హృదయములో నుండి ఈ మాట అనుటకు తగినంతగా ప్రేమిస్తావా, దేవునియొక్క దీవెనలు నీమీద నిలుచును గాక, నా ప్రియమైనదానా, ఆ మనిషితోనే వెళ్ళుము?". ఇప్పుడు, దానిని పరీక్షించండి, పురుషులు మరియు స్త్రీలైన మీలో ప్రతిఒక్కరూ. చూడండి? సరే, నీ ప్రేమ సరియైనదైతే, నీవు ఆమె యొక్క క్షేమమును కోరినట్టైతే, నీవు ఆ పనిచేస్తావు, ఏమిటి, నీవు ఆమెను కలిగి, ఆమెతో జీవించవచ్చు, నీకు తెలుసా, ఆమె నీయొక్క భార్యయై యున్నది, ఆమె నీ భార్యగా వుంటుంది. ఆమె నిన్ను పెళ్ళి చేసుకొంటుంది, కానీ

ఆమె సంతోషముగా యుండదు. మరియు అప్పుడు, నీవు ఆమెను ప్రేమించినట్లైతే, అప్పుడు ఆమె సంతోషముగా యుండాలని నీవు కోరుకొంటావు.

అందుచేత, దేవుని చిత్తము ఏమైయున్నప్పటికీ, దేవుని యొక్క చిత్తమునే జరుగనిమ్ము. నేను ఆమెతో సంతోషముగా యున్నా, లేకపోయినా. నేను చేయుచున్న దానితో నేను సంతోషించునట్లు, నేను జీవించగోరుదును; నీకు తెలుసా, నీవు దేవుని ప్రేమించినా ప్రేమించక పోయినా. (2)

కాని మొదటగా, నీ ఉద్దేశ్యములు మరియు నీ లక్ష్యములు సరిగా యుండాలి. నీవు వాటికొరకు కారణములను కలిగియుండాలి. నీవు కేవలము అడిగియున్నందున దేవుడు. నీకు వాటిని ఇయ్యడు. మరియు దేవుని చిత్తములో, ఒక నిజమైన ఉద్దేశ్యము అక్కడ యుందువరకు, నీవు విశ్వాసముతో అడుగలేవు. చూడు, నీవు స్వస్థత పొందగోరియున్నట్లైతే, నీవు స్వస్థత పొందుటకు కారణమేమైయున్నది? నీవు దేవునికి ఏమి చెప్పుచున్నావు? నీవు స్వస్థతపొందినపుడు, నీ జీవితముతో నీవు ఏమి చేయగోరుచున్నావు?. చూడు, నీవు తప్పక ఒక ఉద్దేశ్యమును, లక్ష్యమును కలిగి యుండాలి, మరియు అది దేవుని చిత్తప్రకారమై యుండాలి. మరియు అప్పుడు, విశ్వాసము నీకు బయలుపర్చబడినపుడు (గలతీ 1:11-17), మరియు దేవుడు తన సారభౌమికమైన కృపద్వారా ఆ విశ్వాసమును అక్కడ యంచినపుడు, అప్పుడు అది సమాప్తమైనది. చూడు? ఇప్పుడు చూడు?

అది పనిచేయదు. ఏ స్వార్ధపూరితమైనది పనిచేయదు, అది పనిచేయదు, నీయొక్క ఉద్దేశ్యములు మరియు లక్ష్యములు, ఖచ్చితముగా పరిపూర్ణముగా యుండాలి, అప్పుడు, నీవు అడుగుటకు విశ్వాస మును కలిగియుంటావు". మన హృదయములు నేరారోపణ చేయని యెడల, మనము ధైర్యముగా వుంటాము. (1 యోహాను 3:21-22). చూడు? చూడు, మనము తప్పక నిశ్చయతను కలిగియుండాలి. "దేవుని యొక్క ఘనతకొరకు దేవునియొక్క మహిమకొరకు ఇది నాకు కావాలి". అప్పుడు దానిలోనికి కదులుటకు విశ్వాసము కాలువయైయున్నది; అట్లు కానియెడల, అప్పుడు నీవు మానసికమైన, జ్ఞానయుక్తమైన ఆలోచనను కలిగియుంటావు, మరియు అది దేవునినుండి వచ్చు నిజమైన విశ్వాసముకాదు. ఆ జ్ఞానయుక్తమైన విశ్వాసము

నిన్ను ఎక్కడికి తీసుకొని వెళ్ళదు. అది నీకు ఉద్రేకమైన దానిని ఇస్తుంది, కాని నీవు ఎదురు చూస్తూయున్న స్వస్థతను నీకు అది నీకు ఇవ్వదు.

మొన్నటి దినమున ఒక మనిషి నాతో అన్నాడు, "మిస్టర్ బ్రెన్హామ్, నీవు ఒక మంచి మనిషివని నేను అనుకొంటాను, అయితే నీవు యదార్థముగా తప్పు". నీవు ఉద్దేశ్యమునకు బయటయున్నావు. నీకు తెలుసా నీవు అంత్యదినమున నీవు దోషిగా తీర్పు చేయబడతావు?" మరియు నేనన్నాను, "చూడు, నేను నీకు ఒక విషయము చెప్పగోరుచున్నాను.

నేను తప్పుయై యున్నట్లైతే, నేను తప్పుయై యున్నానని నేను నమ్మను; కాని నేను తప్పుయై యున్నట్లైతే, నేను బాగుగా ఎరిగియున్నట్లైతే ఇప్పుడు, మరియు నేను ఒక వంద సంవత్సరములు జీవించబోవుచున్నట్లైతే, మరియు నా దారియొక్క ముగింపులో ఆయన నన్ను ఒక దోషిగా తీర్పు తీర్చి, నాతో ఇలా చెపితే, "విలియం బ్రెన్హాం, నీవు నా పరలోకములోనికి వచ్చుటకు అర్హుడవుకావు. వెలుపల చీకటిలోనికి వెళ్ళుము". ఏమిటో నీకు తెలుసా? ఎలాగైనా నేను అక్కడికి వెళ్ళువరకు నేను ప్రతిరోజు ఆయనను సేవిస్తాను. ఆయన యొక్క అర్హతలేని ఎన్నో దీవెనలను నేను ఆయన నుండి పొంది యున్నాను, ఆయన నాకు జీవముకంటె ఎక్కువయై యున్నాడు. ఆయన సమస్తమూ..." నాకున్నవన్నీ, ఎన్నడైనా నేను నిరీక్షించేవన్నీ, నేను ఆయన యొక్క కృప మరియు కనికరము నుండి పొందుకొనియున్నాను. నేను దౌర్భాగ్యుడను, దిక్కుమాలినవాడను, దరిద్రుడను; కాని కృపద్వారా ఆయన నన్ను స్వస్థపరిచాడు, ఆయన యొక్క కృపను బట్టి నేను బలముగాను మరియు ఆరోగ్యముగాను యున్నాను. నేను మంచి కనుదృష్టిని కలిగి యున్నాను. నాకవసరమైనది నేను తినగలను, త్రాగగలను. ఆయన నా కోర్కెలను సరఫరా చేస్తానని ఎన్నడూ వాగ్దానము చేయలేదు; కాని నా అవసరతలు.

మరియు ఆ దినమున పారవేయబడినట్లైతే...నేను ఎక్కడ యుంటానో నేను చూడలేను. "కాని నేను తప్పుయై యున్నానని ఎరిగినట్లైతే, మరియు తప్పుగా యుండుటకు దేవుడు నన్ను ఎన్నుకొన్నట్లైతే, నేను తప్పులోనే జీవించుటకు ఇష్టపడతాను, ఏలయనగా నేను ఆయన యొక్క చిత్తమును చేయగోరుచున్నాను. అదే, ఆయన

యొక్క చిత్తము నెరవేరువరకు నేను ఆయనను ప్రేమిస్తాను (కీర్తన 40:8). ఇప్పుడు అది పెద్దమాట, అయితే నేను ఏ ఆత్మతో దానిని చెప్పియున్నానో, ఆ మార్గములో మీరు దానిని అర్ధము చేసుకొంటారని నా ఆశ. చూడండి, నేను ఆయన యొక్క చిత్తమును చేయగోరుచున్నాను (రోమా 12:1-2). కొద్దికాలము క్రితము నేను ఆయనను ఒకటి అడిగాను, "లేదు", అని ఆయన తన తలను విదిలించాడు. అయినను ఆయన "అవును", అని చెప్పినంతగా నేను, అంతే ఎక్కువగా నేను ఆనందిస్తాను. కారణమేమనగా, "నీ చిత్తము జరుగునుగాక", అని ఎల్లప్పుడు మనము తప్పక అడగాలి. ఆయన "కాదులు", సరిగ్గా... అది ఆయన యొక్క చిత్తమై యున్నటైతే. అది సంపూర్ణముగా ఆయన "అవునులు", కంటె ఎంతో మంచిది, అది చేయుట ఆయన " యొక్క చిత్తమైతే, అప్పుడే నీవు ఆయనను నిజముగా ప్రేమంచినట్లు, ఆమెన్. (5)

కాని మీరు చూడండి, మీరు అడుగునపుడు వీటిని అడగండి, యేసు చెప్పినట్లుగా వారు అడుగుటలేదు. వారు దేవుని ఇటు అటు పరుగులుతీసి పనిచేయు కుర్రవాడుగా చేయుటకు ప్రయత్నము చేస్తారు. "ప్రభువా, నీవు నాకు ఇది చెయ్యి! మరియు అది చెయ్యి". ఏమిచేయాలో ఆయనకు చెప్పుచున్నాము. యేసు అన్నాడు, మీరు ప్రార్ధించునపుడు, ఈవిధముగా ప్రార్ధించండి, "పరలోక మందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధపరచబడును గాక, నీ రాజ్యము వచ్చునగాక, నీ చిత్తము జరుగునుగాక" (మత్తయి 6:9,11). ఎవరు, దాన్ని మనం ఎక్కడ చేయుచున్నామో కనుగొందాము? మన మెల్లప్పుడు దేవుడు పరుగులుతీసి పనిచేసే ఒక కుర్రవాడిగా మన ఎ కొరకు ఏదో చేయాలి అని మనం కోరుకుంటున్నాము. కానీ "నీ చిత్తము జరుగునుగాక", 'అని ఇష్టపూర్వకముగా చెప్పి మనలను మనము ఆయనకు అప్పగించుకొన్నప్పుడు, మన మార్గములను ఆయనకు అప్పగించు కొన్నప్పుడు మనకున్న సమస్తము ఆయనకు అప్పగించు కోవాలి, ఆయన నీపై పనిచేయుటకు నీవు ఇష్టపడినపుడు, నీవు ఆయన మీద పనిచేయుట కాదుబీ అప్పుడు దేవుడు కదులుతాడు (6)

"నీవు లోకమును ప్రేమిస్తున్నపుడు, ఈ లోకంలో వున్న కార్యములను ప్రేమిస్తున్నపుడు. నీలో కనీసము దేవుని ప్రేమ ఉండదు". (1 యోహాను 2:15,17)

చూడండీ నీవు ఇంకను లోకముపై ప్రేమను కలిగియున్నట్లైతే, లోకములోని వారివలె ప్రవర్తించ గోరినట్లైతే, లోకము చేసినట్లు చేయగోరినట్లైతే... ఇంకనూ, నీవు సంఘములో ఉన్నట్లైతే అది మసకగా వుండి గోధుమతో వున్న ఒక గురుజుగింజయై యున్నది; మిగిలిన వారందరితో కేకలు వేయవచ్చు, మిగిలిన వారందరితో ఆనందించవచ్చు. ఆత్మసంబంధమైన దీవెనల్నియూ తిన్నగా నీమీద వున్నది. నీవంటావు, "సరే, నేను ప్రవచిస్తాను". అయితే కైఫా ప్రవచించాడు, అలాగే బిలామును ప్రవర్తించాడు. దానిలో ఏమియు లేదు. (మత్తయి 7:21,23).

"నేను పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును పొందియున్నాను", అది యింకను దానితో చేయునది ఏమియూలేదు. అది కేవలము నీకు ఒక తాత్కాలికమైన వరమైయున్నది. (మత్తయి 5:45).

నిజమైన వరము అక్కడ నీ అంతరంగములో యున్నది, చూడండి. అది దేవుని ద్వారా పుట్టియున్నది. మరియు అదియే సమస్తమును దేవుని వాక్యమునకు మరియు దేవుని చిత్తమునకు నిన్ను నియంత్రణ చేస్తుంది. మరియు అక్కడ నీవు ఎదుగుతావు, చూడండి. అప్పుడు నీవు ఒక దేవుని కుమారుడవు మరియు కుమార్తెయై యున్నావు. నీవు ఒక దేవుని బిడ్డయై యున్నావు (7)

కొన్ని ముఖ్యమైన విషయములలో ప్రభువు చిత్తము కనుగొను శ్రేష్టమైన మార్గము ఏదని మీరు భావిస్తారు? బ్రెన్హామ్ సోదరుడు జవాబిచ్చాడు; ప్రియమైన సోదరుడా నేను మీకు చెబుతాను; కొన్ని ముఖ్యమైన విషయములలో దేవుని చిత్తమును కనుగొను శ్రేష్ఠమైన విధానము ప్రార్ధన చేయుటయే. చూడండీ?.

ఇక్కడ ఒక అద్భుతమైన ఒక చిన్న విషయం వుంది, నీవు ఒక ప్రాముఖ్యమైన విషయమును కలిగి యున్నట్లైతే, ఇక్కడ నేను దానిని చేయు విధానం వున్నది. నేను దానిని ప్రభువు ముందుకు తీసుకువెళతాను. మరియు అవి ఎల్లప్పుడు నా బలమై యున్నది; నేను ప్రభువు కొరకు కనిపెట్టి ఆయన ఏమి చెబుతాడో నేను చూస్తాను. మరియు నాకు నేనుగా ఆ విషయమై తటస్థంగా ఉంటాను, నేను ఏ వైపుపు తీసుకొనను.

నిజానికి ఇప్పుడు నా విషయంలో సమయమంతట గుండా అది చాలా ప్రాముఖ్యమైన విషయం అయితే నేను ఒక దర్శనం కొరకు కనిపెడతాను. అయితే అనేకమందితో దేవుడు దర్శనముల ద్వారా సంప్రదించడు, నేను దానిని మీకు సలహా ఇవ్వను చూడండీ? కారణమేమనగా కొందరు ప్రజలు దర్శనములు కలిగి యుంటారు. మరికొందరు దేన్నో కలిగియుంటారు. మీరు ప్రభువుకు సేవ చేయుచున్న విధానములో బహుశా, నేను చేయలేని దానిని మీరు మరొక దానిని చేస్తారు. మరియు మీరు చేయలేనిదానిని ఏదో నేను చేస్తాను.

చూడండీ? దేవుడు మనతో వేరువేరుగా పనిచేస్తాడు.

కాబట్టి నేను మీ స్థానంలో వున్నట్లైతే, ప్రభువు నుండి నాకు దర్శనములు రానట్లైతే, నేను కేవలము ప్రభువు కొరకు కనిపెట్టి ఇలా అంటాను, "ప్రభువా, ఇప్పుడు నేను ఏ నిర్ణయం తీసుకోవాలో నాకు చూపించు". మరియు అప్పుడు, నీవు ఏ మార్గంలో అప్పుడు దానిని చేయుటకు భావించుచున్నావో, అప్పుడు కొంచెం వేచి యుండుము, తరువాత యింకా కొంచెం దీర్ఘముగా వేచియుండుము, మరియు అది ఏ మార్గమో, ఆత్మ నిన్ను ఏ మార్గంలో నడిపిస్తుందో, మరియు నీవు ఏ వైపు అనుకొన్ని యున్నావో చూడుము...చెప్పు, "ఇప్పుడు తండ్రీ, నా హృదయములో అది నీకు లెక్కకాదు అని నీకు తెలుసు; అయితే దాన్ని గూర్చి నీవు ఏమిచేయాలని కోరుచున్నావో నేను తెలుసుకొనగోరుచున్నాను".

ఆ విధానములోనే కూటములను గూర్చి కొన్నిసార్లు నేను చేస్తాను. ఒకవిధంగా నేను ఇటువెళ్ళాలో లేక అటువెళ్ళాలో అప్పుడు నేను ఆ మార్గమును వెంబడిస్తాను. దానిని చేయువిధానము అదియే. కారణమేమనగా అది అపుడు ప్రార్థనయైయున్నది, నీవు చేయగలిగే శ్రేష్ఠమైన దానిని నీవు చేయుచున్నావు.

నేను దీన్ని నమ్ముతాను, నా స్నేహితులారా జరిగిన దినములలో క్రొత్త నిబంధనలో వున్న పౌలువలె, అతడు తిన్నగా రెండు తిన్నని మార్గముల మధ్య వున్నాడు, అతడు తప్పక "ఇప్పుడు ఏమార్గంలో వెళ్ళాలి, మరియు అతడు మాసిధోనియా నుండి పిలుపు పొందినవాడై, తప్పు మార్గం గుండా బయలుదేరాడు. (అపొస్తులు 16:6,10). నీవు దేనికొరకు ఒక నిర్ణయాన్ని తీసుకొంటున్నపుడు, నేను

నమ్ముతాను నీవు శ్రేష్ఠమైన దానిని చేయుము, అప్పుడు నీవు తప్పులోనికి వెళ్ళకుండా దేవుడు నిన్ను దిద్దుతాడని నేను నమ్ముతాను. దేవుడు దానిని చేస్తాడని నేను నమ్ముతాను. (8)

గమనించండి ఎలాటి సఖ్యత, తండ్రి మొదటగా చూపించితేనే తప్ప, తండ్రిచేత అది ఆయనకు చూపబడువరకు ఆయన ఏదియు చేయలేదు. (దేవునికి మరియు క్రీస్తుకు మధ్య వున్న సఖ్యత. చూడండీ యోహాను 5:19). ఆరీతిగానే వధువు చేస్తుంది, ఆయన తనయొక్క జీవవాక్యమును ఆమెకు చూపుతాడు (ఆయన ఆమెకు చూపుతాడు), ఆమె దానిని స్వీకరిస్తుంది, ఆమె ఎన్నడూ దానిని అనుమానించదు. మరణముతో సహా ఆమెకు ఏదియు హానిచేయదు ఏలయనగా విత్తనము నాటబడినట్లైతే నీరు దానిని తిరిగి పైకి లేపుతుంది, ఆమెన్. ఇక్కడొక రహస్యమున్నది; వాక్యము వధువుతో వున్నది, మరియు వాక్యముతో ఆయన ఏమి చేయగోరుచున్నాడో ఆమె క్రీస్తు మనసు కలిగినదై దానిని ఎరిగియున్నది, మరియు ఆమె దానిని ఆయన నామములో చేస్తుంది. ఆమె యెహోవా ఇలాగు సెలవిచ్చుచున్నాడు కలిగియున్నది.

అది జీవపు అంకురమును కలిగియున్నది; కాబట్టి పరిశుద్ధాత్ముడు అది ఎదిగి దాని ఉద్దేశ్యమును నెరవేర్చువరకు దానికి నీరు కడతాడు. వారు ఆయన ఇష్టమును మాత్రమే చేస్తారు (ఆమెన్. నేను దానిని నమ్ముతాను) మరొక రీతిగా ఎవ్వరూ వారిని ఒప్పించరు. వారు **యెహోవా ఇలాగు సెలవిచ్చుచున్నాడు** కలిగి యున్నారు, లేనిచో వారు మౌనంగా ఉంటారు. అప్పుడు వాడు ప్రభువు యొక్క కార్యములను చేస్తారు. ఏలయనగా అది వారిలో యున్న ఆయనే స్వయముగా (కొలస్సీ 1:26,28), ఆయన తన దినమున వాక్యమును సంపూర్ణము చేసినట్లుగా ఆయన వాక్యమును కొనసాగించుచూ నెరవేరుస్తాడు. ఆయన ఇక్కడ వున్నప్పుడు ఆయన అన్నింటిని సంపూర్ణము చేయలేదు. కారణమేమనగా అది యింకనూ అప్పుడు సమయమై యుండలేదు. (9)

Reference:

[1] "The Queen Of Shebe" (61-0219), par.E7-E8.

2. Why Speak (63-0714M), par, 288-289.

3. "Christ Is Reavealed In His Own Word (65-0822M), par.33-37

[4] "I Have Heard, But Now See" (65-1127E), par.66-69.

[5] "The God Who Is Rich In Mercy" (65-0119), par. 184-187.

[6] "The World Is Again Falling Apart", (63-1127), par. 77-78.

[7] "Things That Are To Be" (65-1205), par. 111-112.

8. "Questions & Answers (61-1015M), COD pg. 681-682, Q-No.163

[9] "The Spoken Word Is The Original Seed" (62-0318), pg. 120

Spiritual Building - Stone No. 51 (new 2010) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. ).

(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724

Daniel Kattupalli (P.O) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,
Pin-521 230. Cell: 96033 51718.

(First Print: December 2018, 1000 copies)